18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 21 సెప్టెంబర్ 2024
పేజీలు : 10

# ఇచ్చిన మాటను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

★షాదీ ముబారక్ చెక్కులు 35 పంపిణీ ★ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 20): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుపేదలకు ఎన్నో హామీలు ఇచ్చి ఆ హామీలను తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ అని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. మిగతా 2లో

# ధ్యానం జీవితానికి దిశను చూపుతుంది

– కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ




నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): ధ్యానం జీవితానికి దిశను చూపుతుందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు. యువత ధ్యానం, యోగావంటి సాధనాలతో కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని ఆయన కోరారు. నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో శుక్రవారం కామన్‌వెల్త్ యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్స్ టు కంబార్ట్ డేజార్టీపికేషన్ (యుఎన్ సిసిడి), తెలంగాణ ప్రభుత్వం, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ( ఏ ఐ సి టి ఈ), ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రిసెర్చ్ (ఐకార్) సహకారంతో రైజింగ్ విత్ పేరుతో అంతర్జాతీయ యూత్ సెమినార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెమినార్‌కు కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ముఖ్య అతిథిగా హాజరై రామచంద్ర మిషన్ వ్యవస్థాపకులు కమలేజీ పటేల్ (దాజీ) తో కలిసి జ్యోతిప్రజ్వళనగావించి లాంచనంగా సెమినార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం విలువను ప్రపంచానికి చాటుతున్న రామచంద్ర మిషన్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ధ్యానం జీవితానికి దిశను చూపుతుందని, మనసుకు స్థిరత్వాన్ని ఇస్తూ మనమే ఎదిగేలా నిలబెడుతుందని ఆయన పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ముందు మనసు నిర్మలంగా ఉంచుకోవాలన్నారు. ధ్యానం ద్వారా మనసు శరీరం నిర్మూలంగా తయారవుతుందని, తద్వారా మనము చేరుకోవాల్సిన గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చని కేంద్ర మంత్రి సూచించారు. నిబద్ధత, అంకితభావంతో ముందుకెళ్తే సఫలత విజయం సాధిస్తారన్నారు. మిగతా 2లో

# ప్రతి గ్రామపంచాయతీల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

★వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)ః జిల్లాలోని ప్రతి గ్రామ పంచా యతీలో ప్రజా పాలన సీవా కేం ద్రాలు ఏర్పాటు చేస్తామని,ప్రజా పాలనపై వచ్చిన దరఖాస్తులపై దృష్టిసారించి క్షుణంగా పరిశీ లించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్ర వారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలు నుండి ఆయన అన్ని మండలాల ఎంపిడిఓలు,ఎంపిఓలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....జిల్లాలో 566 గ్రామా పంచా యతీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలకు వచ్చిన ప్రజలను ఏ ఒక్కరిని కుడా రిటన్ పంపరాదని, వారి యొక్క గ్యాస్ సిలిండర్ కనెక్షన్ కోసం, రేషన్ కార్డ్, ఆదార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ , ఫోన్ నెంబర్ తీసుకొని ఏదైనా సమస్య ఉంటె క్లియర్ చేయాలి,ఎవ్వరిని కూడా తిరిగి పంపరాదని ఆదేశించారు. మిగతా 3లో




# 6 గ్యారెంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20)ః మేజర్ న్యూస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మోమిన్ పేట్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా. రూ. 500.లకు గ్యాస్ సిలిండర్ పొందుతున్న లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గ్యాస్ సిలిండర్ పొందుతున్న లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసిన 6 గ్యారంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. యావత్ తెలంగాణలో ఉన్న ఆడపడుచుల ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నరు. బిర్ఎస్ బీజేపీ పాలనలో మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలు గత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. మిగతా 3లో



# శుభప్రద్ పటేల్‌ను అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

★వికారాబాద్ జిల్లాలో తాజా రాజకీయాలపై సుధీర్ఘ మంతనాలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20)ఃరాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఎన్. శుభప్రద్ పటేల్ శుక్రవారం హైద రాబాద్ లో కేటీఆర్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీ కమిషన్ సభ్యుడిగా మూడు సంవత్సరాలు విజయ వంతంగా పూర్తి చేయడంతో కేటీఆర్ వారిని శాలువాతో సన్మానించి అభినం దించారు. బీఆర్ఎస్ పార్టీలో శుభప్రద్ పటేల్ కు కీలక స్థానం ఉంటుందని భరోసా కల్పించారు. బీఆర్ఎస్‌తోనే యువతకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో గతం కన్న రెట్టింపు ఉత్సహం తో పని చేయాలని సూచించారు. తెలంగాణ లో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# భక్తిభావాలతోనే సమాజంలో శాంతి



★వీర్లపల్లిలో ఘనంగా గణనాధుడి నిమజ్జనోత్సవం

★ముఖ్య అతిధిగా హాజరై రూ.1,11,111/-లకు గణనాధుడి లడ్డూ ప్రసాదం దక్కించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు దైవచింతన, ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని ఆయన కోరారు. నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ చిందం రాములమ్మ కుమారుడు చిందం నర్సింహ్మా ఆధ్వర్యంలో శుక్రవారం గణనాధుడి నిమర్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కుమారుడు, ఉత్సవకమిటి నాయకులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన లడ్డూవేలం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గణనాధుడి లడ్డూ ప్రసాదాన్ని ఒక లక్షా 11వేల 111 రూపాయలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు, తాజా మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, ఉత్సవకమిటి నాయకులు చిందం నర్సింహ్మా, శేఖర్‌గౌడ్, అన్వర్ పాషా, రాజశేఖర్, సంజీవ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 35 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు కార్పొరేషన్ మేయర్ బాలాపూర్ ఎమ్మార్వో లతో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు శుక్రవారం బిఎంసి కార్యాలయంలో చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగాస్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రాకముందు నిరుపేదలకు ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా పబ్బం గడుపుతుందని విమర్శించారు. అంతే కాకుండా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఒక లక్ష 16 వేల తో పాటు తులం బంగారం కూడా ఇస్తామన్న హామీ ఇప్పటివరకు ప్రజలకు అందలేదని అసమర్థ సర్కార్ అని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయరు పారిజాత రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేషన్ సిబ్బంది బాలాపూర్ మండల తాసిల్దారు ఇంద్రదెవి,మండల సిబ్బంది కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు కోఆప్షన్ సభ్యులు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు కార్యకర్తలు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడికి పాల్పడ్డ ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

★సి.ఐ జగదీష్‌తో కలిసి ఘటనా స్థలంలో విచారణ చేపట్టిన ఇబ్రహీంపట్నం ఏసిపి కే.పి.వి. రాజు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో ఈనెల 19న యాచారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొర్ర రాజు అనే వ్యక్తిపై నాగిల్ల గ్రామానికి చెందిన సాటు కుమార్, అతని స్నేహితుడు వ్యక్తిగత కారణాలతో కర్రలతో దాడిచేసిన ట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఎస్సీ ఎస్టీ ఆకృత్యాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నాగిల్లలోని ఘటనా స్థలాన్ని ఇబ్రహీంపట్నం ఏసిపి కె.పి.వి రాజు సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఏసిపి వెల్లడించారు. ఏసిపి విచారణ సమయంలో నాగిల్ల మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య, ఫిరోజ్‌నగర్ (పేట) కాంగ్రెస్ నాయకులు గోసుల వెంకటేష్‌యాదవ్, గ్రామస్థులు ఉన్నారు.

## ప్రభుత్వ విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తి అరెస్టు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): కడ్తాల్ మండలం గోవిందాయిపల్లి తాండలో ఈనెల 19న నిర్వహించిన గణేష్ నిమజ్జనం సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు కానిస్టేబుళ్ళపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించిన అదే తాండకు చెందిన నేనావత్ సేవ్య అనే వ్యక్తిపై కేసు నమోదుచేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు కడ్తాల్ ఎస్.ఐ వరప్రసాద్ తెలిపారు. గణేష్ నిమర్జనోత్సవానికి బందోబస్తు గురించి కానిస్టేబుల్ మహేష్ తో పాటు హోంగార్డు లక్ష్మణ్‌లపై నేనవత్ సేవ్య అనే వ్యక్తి తమ పట్ల దురుసుగా ప్రవర్తించి, బూతులు తిట్టి నెట్టివేసినట్లు కానిస్టేబుల్ మహేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు సేవ్యపై కేసు నమోదు చేసి రిమండ్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల, వారి విధులకు ఆటంకం కల్గించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్.ఐ వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భక్తిభావాలు సమాజశాంతికి దోహదం

– కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): భక్తభావాలు, దైవచింతనలు సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలోని బ్రహ్మంగారి కాలనీలో శుక్రవారం నిర్వహించిన గణేష్ నిమర్జనోత్సవ కార్యక్రమానికి లక్ష్మినర్సింహ్మారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి నాయకులు, మాజీ వార్డుసభ్యులతో కలిసి గణనాధుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవకమిటి ఆధ్వర్యంలో లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ వార్డుసభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్, ఉత్సవకమిటి నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మత్స్యకార్మికారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

★జిల్లా ఉపాధ్యక్షులు పులగాజుల జంగయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 20): రాష్ట్ర మత్స్యకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులగాజుల జంగయ్య, మండల అధ్యక్షులు కాకి రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ముదిరాజ్ భవన్‌లో గోడపత్రికను విడుదల చేశారు. "హలో మత్స్యకార చలో ఇబ్రాహింటపట్నం" పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ... చెరువులు, కుంటలను కాలుష్యం నుండి కాపాడాలని, మత్స్యకార సొసైటీలకు ఉచిత చేపపిల్లలకు బదులుగా నగదును జమచేయాలన్నారు. మత్స్య కార్మికులకు 10 లక్షల భీమా, 100 శాతం సబ్సిడీ ఋణాలు అందించాలన్నారు. గత అనేక సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 25 ఇబ్రాహింపట్నంలో జరిగే రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాకి మధుసూధన్, పిట్టల పాండు ముదిరాజ్, కొర్వి సురేందర్, గొరెంకల అనురాధ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): మండల పరిధిలో మాల్ మార్కెట్లో విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో గణేష్ ని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గణపయ్యను శోభయాత్ర నిర్వహిస్తున్న కార్యక్రమంలో మహిళలు నృత్యాలు ఆకర్షంగా నిలిచాయి. గణపయ్యను గణపతి పప్పా మోరియా అంటూ నినాదాలతో హొరెత్తించారు. వందలాదిమంది భక్తులు పాల్గొని గణపయ్యను సాగరములో సాగనంపారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర యూత్ సభ్యులు చెలిమల బాలకృష్ణ, ఎల్లపల్లి రాజు, జక్కర్త రవి, పూలమోని లింగం, వరికుప్పల శివ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం జీవితానికి దిశను చూపుతుంది



**మొదటిపేజీ తరువాయి...** ప్రపంచంలో భారత దేశం మాత్రమే 9 నెలల్లోనే కరోనా వ్యాక్సిన్ ను కను గొన్నారని అదే దేశ వైద్య పరిశోధనకుల గొప్పతనం అన్నారు ఆధునిక శాస్త్రం సైతం అంతర్గత ఆరోగ్యం బహుళ స్థాయిలో వైద్యం మరియు చికిత్స విధానం ఎలా ఉందో అర్థం చేసు కోవడం ప్రారం భించిందన్నారు. భారత ప్రభుత్వం వికసిత్ భారత్ పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టిందని కేంద్రమంత్రి తెలిపారు. ప్రజల ఆరోగ్యం మానసిక భౌతిక బావోద్వేగ మరియు ఆధ్యాత్మిక అంశాలను ప్రజలకు బోధించడంలో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ డేస్ సంస్థ సేవలు చేయమని అన్నారు. ప్రజలు అంతర్గత విషయాలపై శ్రద్ధ పెట్టడం ఎంత ముఖ్యమో తెలుసుకోవాలని ఆయన కోరారు. అనంతరం కేంద్ర మంత్రి ఇతరులతో కలిసి ధ్యాన మందిరంలో 15 నిమిషాల పాటు ధ్యానం చేశారు.తదనంతరం కన్హాశాంతి వనంలో కమలేష్ పటేల్‌తో కలిసి కేంద్రమంత్రి వివిధ రకాల మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర మిషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

దవళగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ కార్యదర్శి శివాజీ



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): తిరుపతి శ్రీవారి లడ్డ ప్రసాదం కల్తీ చసిన వ్యక్తులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని మల్తుంకర్ శివాజీ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేశంపేట్ శ్రీ దవళగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ కార్యదర్శి మల్తూంకర్ శివాజి మాట్లాడుతూ... పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వును ఉపయోగించినట్లు టెస్టుల్లో నిర్ధారణ కావడం తో మనో భావాలు ఎంతగానో బాధపడ్డామని ఈ దురదృష్టకరమైన సంఘటన యావత్ హిందూ సమాజం ఖండిస్తుంది అని ఆవేదన వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకురావడం అభినందనీయం అని అన్నారు. దీనిపై కేంద్రస్థాయిలో ప్రత్యేకమైన కమిటీ వేసి నిజాల నిగ్గు తేల్చాలి. హిందూ ధర్మ పరిరక్షణ కాపాడాలని అన్నారు. బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ దవళగిరి శ్రీవేంకటేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు %చీ%.జంగయ్య చారి, మరియు గడ్డమిద్ది రాములు, బాలస్వామి, %జు%.రాఘవేందర్ గుప్తా,సంధిప్, యాదయ్య ,శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# భూ వ్యవహారం కోర్టులో నడుస్తుండగా న్యాయవాదుల లొల్లి ఏమిటి?

- అడ్వకేట్స్ ప్రెస్మీట్స్ పెడితే కోర్టు ధిక్కరణకు వర్తించరా
- యూనిఫామ్ వేసుకొని విలేకరుల సమావేశం పెట్టవచ్చా
- తాండూరులో ఎక్కడ చూసినా ఇదే చర్చ



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని హైద్రాబాద్ రోడ్డు మార్గం ప్రాంతంలో ఉన్న ఒక భూ సమస్య పంచాయితీ నాలుగు రోజుల నుంచి రచ్చరచ్చ గా సాగుతుంది. సర్వే నెంబర్ 51 తోపాటు 5వ సర్వే నెంబర్ లో గలా భూ పంచాయితీ కొన్నేళ్ల నుంచి సాగుతుంది. ఈ భూమి విలువ కోట్లాది రూపాయలు పలకడం తో ఒక ప్రత్యేకత సంతరించుకుందని చెప్పవచ్చు. మూడు రోజుల క్రితం ఇక్కడ భూమి తనదే అంటూ తాండూరుకు చెందిన వ్యాపారి కటకం వీరేందర్ భూమి దగ్గరకు వచ్చి కంచె వేయడానికి సిద్ధం అయ్యాడు. ఇంతలోనే ఆ భూమికి సంబంధించి జీపీఏ హోల్డర్ ఇర్ఫాన్ అక్కడకి వచ్చి అడ్డు చెప్పారు. ఇంతలోనే వీరేందర్ తరపున పెద్ద ఎత్తున తన అనుచరులు రావడంతో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగప్రవేశం చేయడం వెంటనే ఇరువర్గాల వారు డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. వెంటనే ఒకరిపై ఒకరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డికి ఫిర్యాదులు చేసుకొని తమతమకు సంబంధించిన డ్యాకుమెంట్లను సమర్పించారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తులకు శ్రీకారం చుట్టగా ఇరువర్గాల కు చెందిన ఇద్దరు అడ్వకేట్స్ మరుసటి రోజు విలేకరుల సమావేశం పెట్టారు. తమతమకు అనుకూలంగా ఎవరికి వారు మాట్లాడారు. ఒక వర్గానికి చెందిన ఒక నేత అధికార పార్టీకి చెందిన నేత అండతోనే ఈ కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. దానికి కౌంటర్ గా అధికార పార్టీకి చెందిన నేతలు మండిపడ్డారు. వారివారి స్వార్థం కోసం నేతలను ఈ వ్యవహారంలో లాగొద్దని హెచ్చరించారు. మొత్తం మీద ఈ భూ పంచాయితీ వ్యవహారం కొన్నేళ్ల నుంచి కోర్టులో నడుస్తుంది. ఐతే కోర్టులో నడుస్తున్న వ్యవహారం గురించి న్యాయవాదులు ప్రెస్మీట్లు పెట్టి స్టేట్మెంట్స్ ఇవ్వడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. న్యాయవాదులు ప్రవర్తించిన తీరు కోర్టు ధిక్కరణ కిందకి రాదా అని పలువురు అంటున్నారు. ఏకంగా ఒక న్యాయవాది కోర్టులో హాలులో ఉపయోగించే యూనిఫామ్ ను వేసుకొని బయట ప్రెస్మీట్లు పెట్టడం ఏమిటని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. న్యాయ సూత్రాలకు విరుద్ధంగా న్యాయవాదులే ప్రవర్తించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాండూరులో ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగుతుంది. ఇదిలావుండగా తాండూరులో కొన్నేళ్ల నుంచి కొందరు వ్యక్తులు ప్రత్యేక స్కెచులు వేస్తూ భూములు ఎక్కడెక్కడ ఖాళీగా ఉన్నాయి అని తెలుసుకొని భూ యజమానులు నుంచి జీపీఏ హోల్డర్ గా చేసుకోవడం లేక బోగస్ పత్రాలు సృష్టించి తామే జీపీఏ హోల్డర్స్ అంటూ తరచుగా కబ్జాలకు పాల్పడ్డారు.బడా రాజకీయ నాయకుల అండదండలతో ఎన్నో అక్రమాలకు పాల్పడడం ఇప్పుడు అలాంటి అక్రమాలకు చెక్ పడడం తో కొందరు జీర్ణించుకోలేక పోతున్న మెజారిటీ ప్రజలు అభినందిస్తున్నారు.

# బిజెపి పార్టీ సిద్ధాంతమే జాతీయ వాదం

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



సభ్యత్వ నమోదును అందజేస్తున్న దృశ్యం.

ధారూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)ః మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమర్థవంతంగా సభ్యత్వం చేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు.కరోనా లాంటి కష్ట సమయంలో ప్రతి పౌరునికి వ్యాక్సిన్ అందించి, ప్రపంచ దేశాల చూపు భారత్ పైపు చూసేలా చేసిన ఘనత ప్రధాని మోదీదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ వంటి విచ్ఛిన్నకర విద్రోహ పార్టీలను వీడి,దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిచ్చే భారతీయ జనతా పార్టీలో చేరండని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర,నియోజక వర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, నరోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్, పాండు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డితోనే మాదిగలకు న్యాయం

## ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



కొడంగల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పిడమర్తి రవి, ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 20): సీఎం రేవంత్‌రెడ్డితోనే మాదిగలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా శుక్రవారం కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన ప్రజా సంఘాల నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చొరవతోనే ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేయడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణను జిల్లాల వారీగా చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉమ్మడి 10 జిల్లాల్లోని మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు. జనాబా ప్రాతిపాదికన జిల్లాల వారీగా వర్గీకరణ కోసం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు అన్నీ జిల్లా కేంద్రాల్లో మాదిగల మేలుకొలుపు యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 30న భువనగిరిలో మాదిగల మేలు కొలుపు యాత్ర ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.రమేశ్ బాబు, కే.శ్రీను, పి.శ్రీను, మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బి.వీరేందర్, ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యం.ఉపేందర్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బి.సురేశ్, డి.నరేశ్, యం.ప్రసాద్, జేఏసీ ఓయూ అధ్యక్షుడు జీ.గణేశ్, కళాకారులు పిడమర్తి రాంబాబు, వజిత్, గణేశ్, సాయిలు, చిన్నయ్య, కనకప్ప, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామపంచాయతీల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

మొదటిపేజీ తరువాయి...

ప్రజాపాలన యప్‌లో రేషన్ కార్డ్స్ ఎంత మందికి మ్యాచ్ అయినవి, మ్యాచ్ కానివి ఇంకా ఎన్ని ఉన్నవని మండలాల వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు.జిల్లాలో ఉండే అంగన్ వాడి సెంటర్ల బిల్డింగ్స్ కు పెయింటింగ్ , త్రాగు నీరు, టైలెట్స్ పూర్తి చేయాలనీ సూచించారు.నర్సరీలలో నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలనీ,పనులన్నింటిని పెండింగ్ ఉండకుండా పూర్తి చేయాలనీ ఆదేశించారు. మిషన్ భగీరథ వాటర్ ప్రతి సెంటర్‌లో ఉండేలా ఏర్పాటు చేయాల నీ ఆదేశించారు. అదేవిదంగా లైట్స్,ఫాన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌ల వల్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా వారిని అభినందించారు.ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా జాబ్ కార్డ్స్ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు.గ్రామాలలో నిరంతరం పారిశుద్ధ్యం మెరుగు పరుస్తూ పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ పై దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్,డిఆర్‌డిఎ శ్రీనివాస్,మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి,జిల్లా శిశు సంక్షేమ శాఖా అధికారి కృష్ణ వేణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి...

సిలిండర్. ధర. రూ. 400 నుండి. రూ. 1000లు పెంచిన ఘనత గత ప్రభుత్వానిదే అన్నారు. గతంలో మహిళలకు చేయూతన అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళా సంఘాలకు పూర్వం వైభవం వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఇప్పటికే పావుల వడ్డీ రుణాలు. పునః ప్రారంభించారు. సబ్సిడీ ద్వారా 500 కే అందిస్తున్నామన్నారు త్వరలో మహాలక్ష్మి పథకంలో మహిళలకు. రూ 2500 ఇస్తామన్నారు అదేవిధంగా తులం బంగారం ప్రైవేటు ఉద్యో గాలు త్వరలో ఇస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు త్వరలో పంపించేస్తా మన్నారు అన్ని విధాల రైతులను ఆదుకుంటామన్నారు. రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు అన్ని విధాల రైతులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్, మండల ప్రత్యేక అధికారి పూర్ణచందర్ రావు, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి, అయ శాఖల అధికారులు నాయకులు సుభాష్ గౌడ్, మర్పల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, జిల్లా డిసిసి కార్యదర్శి మణెయ్య యాదవ్, ఎజాజ్ పటేల్, విట్టల్, రఘురాం రెడ్డి, బి. బిచ్చిరెడ్డి, చంద్రన్న, మహేందర్ చారి, మల్లారెడ్డి, ఆయా గ్రామాల నాయకులు ఆయా గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

## కేసు నమోదు ఎస్సై గఫార్



బషీరాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 20): బషీరాబాద్ మండల పరిధిలోని గోట్టిగా కలాన్ గ్రామానికి చెందిన కిష్టని పకీరప్ప తండ్రి కిష్టప్ప వయసు 43 సంవత్సరాలు అనే వ్యక్తి గోట్టిగా కాలన్ వాగు నుండి అక్రమంగా తన యొక్క నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తుండగా బషీరాబాద్ పోలీసులు విచారించగా ఎలాంటి ప్రభుత్వా అనుమతులు చూపించలేడు కావున కేసు నమోదు చేయనమైనదని ఎస్ఐ గఫార్‌కు ప్రకటనలో పేర్కొన్నారు.

# దార్ సలాంకు బయలుదేరుతున్న ముస్లిం సోదరులు



ధారూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)ః మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రం,మండల పరిధిలోని వివిధ గ్రామాల ముస్లిం సోదరులు జమా మజీద్ నుండి లతీఫ్ వున్నీస మజీద్ నుండి హైదరాబాద్ లోని ధార్ సలాం కు బయలుదేరారు. అక్కడ ప్రవచనాలు, ఇస్లాం మత గ్రంధాల గురించి వివరిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం మండల అధ్యక్షుడు మోహీస్ ఖురేషి,ముస్లిం సోదరులు వాహనాలలో తరలి వెళ్లారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

పెద్దేముల్,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20)ః పెద్దేముల్ మండల పరిధిలో ని గాజీపూర్ గ్రామంలో నమ్మదగి న సమాచారం మేరకు అక్రమం గా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నా రు. పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దారు ,వికారా బాద్ జిల్లా మరియు పెద్దేముల్ ఎస్సై సిబ్బంది అందరూ కలిసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకు న్నారు. జహీరాబాద్ కు చెందిన కళ్లెం వెంకట్ టిఎస్15యుఈ 9905 నెంబర్ గల వాహనం ద్వారా తరలిస్తుండగా పట్టుకున్నారు.ఇట్టి బియ్యాన్ని ఎవరికి విక్ర యిస్తావని వెంకట్‌ను అధికారులు ప్రశ్నించగా తను జహీరాబాద్‌కు చెందిన బో యిని సుభాష్‌కు అమ్మడానికి తీసుకొని వెళ్తున్నానని తెలిపారు.దీంతో పై ఇద్దరి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపారు.



పోలీసులు స్వాదీనం చేసుకున్న రేషన్ బియ్యం.

# వృద్ధురాలిపై ముగ్గురు యువకుల లైంగిక దాడి

- మేడ్చల్ జిల్లా బండ మాదారంలో ఘోరం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)ః జిల్లాలోని మేడ్చల్ మండలంలోని బండమాదారం గ్రామంలో సభ్య సమాజం తలదించుకునే సంఘటన చోటు చేసుకుంది.. గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు సుమారు 80 నుండి 90 సంవత్సరాల వయస్సు ఉంటుంది. ముగ్గురు యువకులు ఆమెపై లైంగిక దాడి చేసి అత్యాచారం చేశారు. ముగ్గురిలో ఇద్దరు నిందితులు పరారు కాగా ఒకరిని గ్రామస్థులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు వృద్ధురాలిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలిస్తున్నారు.

# ప్రభుత్వం మారినా...శ్రీరామ కాలనీ సమస్యలు తీరవా

▶▶ ప్రజల సమస్యలు ముఖ్యమా...అధికారుల సమావేశాలు ముఖ్యమా

▶▶ 10 నిమిషాల వర్షానికే అతలాకుతలమవుతున్న శ్రీరామ కాలనీ

▶▶ మా గోడు పట్టించుకోరా అని ఆవేదన చెందుతున్న జల్ పల్లి ప్రజలు

▶▶ ఫిర్యాదులు చేస్తే మా సిబ్బంది వచ్చి చేస్తారులే...కమిషనర్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):వాన పడితే భయపడాల్సిందేనని అంటున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు. ప్రభుత్వం మారింది...కానీ మా సమస్యలు మాత్రం మారడం లేదంటూ ఆవేదన చెందుతున్నారు.పది నిమిషాల వర్షానికి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ అతలాకుతులమవుతున్నది. వర్షానికి వచ్చే నీరు చెరువులు,గుంతలుగా మారి వాహనాలు మునిగి, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఇంటి నుండి బయటికి అడుగు పెట్టే పరిస్థితి లేదంటున్నారు.ఎక్కడ ఎలాంటి గుంత ఉంటుందో అందులో పడి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుంటాయోనని భయాందోళనలో కాలనీ ప్రజలు జీవిస్తున్నారు. అందుకుగాను స్థానికులు ఫిర్యాదులు చేసిన మా సిబ్బంది వచ్చి చేస్తారు లే...మాకు అధికారుల సమావేశాలే ముఖ్యమని మున్సిపల్ కమిషనర్ తెలపడంతో కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక 18వ వార్డు కౌన్సిలర్ కు కూడా పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదని అంటున్నారు.దానికి తోడు సింఘానియా ఫుడ్ ఇండస్ట్రియల్ ఎగువన ఉండే నీరు కాలనీ దిగువకు వదలడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతుందని స్థానికులు తెలుపుతున్నారు. మరి అలాంటి కంపెనీల పట్ల చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. అలాంటి కంపెనీల పట్ల అంత మక్కువ ఎందుకని ప్రశ్నిస్తున్నారు.మున్సిపల్ అధికారుల అలసత్వం, సిబ్బంది మామూళ్లకు అలవాటుపడడమే దీనికి కారణం అంటున్నారు.అధికారులు ఇలాంటి సమస్యలను ముందే గ్రహించి, తగు సిబ్బందిని ఏర్పాటు చేసి, వాటి గురించి తగు చర్యలు చేపట్టాలని పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఎలాంటి ఫలితం లేదని వాపోతున్నారు. కాలనీలో ఇలాంటి సమస్యలు ఎన్నో ఉన్న అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వహించడం పట్ల కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పది నిమిషాల వర్షానికి ఇలాంటి పరిస్థితి నెలకొంది అంటే, అధికారుల,సిబ్బంది పనితీరు మనకు అర్థం కావాల్సిందేనని సూచిస్తున్నారు. ఇలా మరి ఎన్ని రోజులు శ్రీరామ కాలనీ ప్రజలు అవస్థలు పడాలి. కాలనీ సమస్యలు తీరేది ఎన్నడు,అసలు కాలనీ సమస్యలు తీరుతాయో లేదో అని ఆవేదన చెందుతున్నారు. డ్రైనేజీ, రోడ్లు,పారిశుద్ధ్యం లాంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు ఉంటే ఎంత లేకుంటే ఎంత అనే ఆలోచనలో కాలనీ ప్రజలు ఉన్నారు.ఏది ఏమైనా శ్రీరామ కాలనీలో వాన పడితే భయపడాల్సిందేనని ప్రజలు తెలుపుతున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు ప్రజలు.

# గుర్రంగూడ రహదారి పనులు ముమ్మరం

★ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో రహదారి పనులు వేగవంతం

★బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 20):ఇటీవల వినాయక నిమజ్జనంలో జిల్లా కలెక్టర్ శశాంక్ పర్యవేక్షణ నేతృతంలో గుర్రం గూడ రహదారి పనులు ముమ్మరం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటించడం జరిగిందని కార్పొరేషన్ మేయర్ ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మేయర్ పేర్కొన్నారు. ఆ సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమం ఉన్న నేపథ్యంలో బాలాపూర్ రహదారిని బాగు చేయాలని కలెక్టర్ గారిని కోరడంతో కలెక్టర్ ఆదేశాలకు మేరకు ఆ రహదారి గతుకులు లేకుండా బాగుపడిందని తెలిపారు. అదేవిధంగా వెంటనే గుర్రం గూడ రోడ్డును కూడా పనులు మొదలు పెట్టాలని కలెక్టర్ ని కోరగా పనులు మీరు ప్రారంభించండి నేను ఆదేశాలు జారీ చేస్తానని అనడంతో గుర్రం గూడ రహదారి పనులు కూడా నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కలెక్టర్ కు మరియు కమిషనర్ కి డి ఈ కి తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పారిజాత నరసింహారెడ్డి తెలిపారు. అదే విధంగా వచ్చే సోమవారం నాడు గుర్రం గూడ లో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేసుకుందామని ఆమె ఈ సందర్భంగా అన్నారు. గతంలో ఈ రహదారిని ఎన్నిసార్లు బాగు చేయుచున్న గతుకులతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు శాశ్వత రోడ్డు నిర్మాణం జరుగుతుంది కావున ఎవరు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ రహదారి నిర్మాణం చేస్తున్నామని అన్నారు ఇందుకు సహకరించిన గుర్రం గూడ ప్రజలకు ఆమె అభినందనలు తెలిపారు.

## 3లక్షల20వేల ధర పలికిన దిద్యాల కాలనీ వినాయకుడి లడ్డు



శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : శంషాబాద్ మండలం పెద్దతూప్రా గ్రామంలో దిద్యాల వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకుడి నిర్మజన కార్యక్రమంలో భాగంగా వినాయకుడి నవరాత్రి పూజలందుకున్న ముఖ్యమైన లడ్డు వేలంపాట లో శంషాబాద్ మండలంలోనే రికార్డు స్థాయి ధర పలకడం విశేషం. అక్షరాల 3,20,000/-మూడు లక్షల 20వేల రూపాయలతో పెద్దతుప్ర మాజీ ఎంపీటీసీ దిద్యాల యాదగిరి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిమ్స్ హాస్పటల్ ఎండీ. డాక్టర్ రాంరాజ్, శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... దినదినాభివృద్ధి చెందుతూ దిద్యాల కాలనీ వాసులను పెద్దతూప్ర గ్రామ ప్రజలను ఆ గణనాథుని కృపాకటాక్చాని కురిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దిద్యాల వెంకటయ్య, దిద్యాల కాలనీ వినాయక సేవా సమితి కమిటీ వారు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా ఊరేగింపు నిర్వహించారు.

# అత్యదిక సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ బిజేపి



## బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మినారాయణ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : ప్రపంచంలోనే అత్యదిక సబ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీనేనని బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మినారాయన అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎబి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు ప్రధాని మోదీ ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలిపాడని కొనియాడారు. ప్రపంచంలోనే మొద టి ఆర్దిక అభివృద్ధి చెందిన దేశంగా మన దేశాన్ని భావి భారత పౌరులు చూడాలనే లక్ష్యంతో ప్రధాని ముందుకు పోతున్నారన్నారు. ఆయనకు మద్దతుగా భారత పౌరులు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో 60 వేలకు పైగా సభ్యత్వలు నమోదయ్యాయని , ప్రతి మండలంలో 50 వేలకు తగ్గకుండా సభ్యత్వాలు పూర్తి చేయాలని తెలిపారు. బిజేపి పార్టీ సభ్యత్వాలు తీసుకునేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహ్మారెడ్డి, సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్దన్ రెడ్డి, అందెబాబయ్య, మదన్మోహన్ గుప్త , మనోహర్ రెడ్డి, వంశీకృష్ణ, వెంకటేశ్, మురళి, లక్ష్మికాంత్ రెడ్డి, శ్రీను, రుషికేశ్, చెట్ల వెంకటేశ్, మాణిక్యం, రఘురాం గౌడ్, మహేదంర్ రెడ్డి, సురేశ్, కృష్ణయ్య తదితరులు పాల్గోన్నారు.

## కందవాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 20) ః కంద వాడ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కందవాడ మాజీ ఉప సర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణగౌడ్ శుక్రవారం జిల్లా ఉపవైద్యాధికారి డా.దామోదర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... చేవెళ్ల మండలానికి ఒకటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆలూర్ గ్రామంలో ఉందని, కందవాడ చుట్టుపక్కలా గ్రామాలు ప్రజలు, గర్భిణీ స్త్రీలు, వృద్దులు, బాలింతలు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని, గ్రామీణ ప్రాంతంలో సరైన సమయంలో వైద్యం అందలేక పెద్ద ఆసుపత్రుల్లో చూపించుకునే స్తోమత లేక నానాఅవస్థాలు పడుతున్నారని తెలిపారు. కందవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే కందవాడ గ్రామంతో పాటు గుండాల, లక్ష్మిగూడ, సాయిరెడ్డిగూడ, నారాయణదాస్‌గూడ, మల్లారెడిడగూడ, పల్గుట్ట, ఎర్రోనికోటాల గ్రామాల్లో సుమారు 30వేల జనాభా ఉంటుందని వివరించారు. మండలంలో ఆలూరులో ఒకే ఆరోగ్య కేంద్రం ఉండడంతో గర్భిణీలు, బాలింతలు అక్కడికి వెళ్లి రావడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన సమయంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు. మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి కావ్య, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, పద్మ, శివనీల, శంకర్‌సింగ్, నరేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## మద్యానికి బానిసై భార్య మరణానికి కారణమైన నిందితుడికి జీవిత ఖైదు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 20): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాగుడుకు బానిసై భార్యను తరచూ ఇబ్బందులకు గురి చేస్తూ తాగిన మైకంలో భార్యను కొట్టి చంపిన చిట్టోళ్ళ వీరయ్య అలియాస్ వీరప్ప (48) కి రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. సీఐ నాగరాజు వెల్లడించిన వివరాలు... మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందనవనంలో లేబర్ పని చేసుకుని జీవించే వీరయ్య తాగుడుకు బానిసై తరుచూ భార్యను వేధించడంతో ఎల్బీనగర్ మూడవ ఏడి న్యాయమూర్తి దోషిగా నిర్ధారించి నిందితుకి జీవిత ఖైదు వెయ్యి రూపాయలు జరిమానా విధించారనీ తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యాస్ సబ్సిడి అందుతుంది



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 20): ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సబ్సిడి అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నేదునూరులో 500 గ్యాస్ సబ్సిడి కింద 4 వందల మంది లబ్దిదారులకు ప్రొసిడింగ్‌లు అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, రూప్‌చందర్, సొసైటీ డైరెక్టర్ పాండురంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదిరెడ్డి, బాబు, నావాబ్, మస్తాన్, కృష్ణ నాయక్, రాములు, దర్శన్, ఆరోగ్య రెడ్డి,డి.రాములు, నాగరాజు భిక్షపతి, వెంకటయ్య, డీలర్లు రామ్‌చందర్, కర్ణాకర్, పర్వతాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డెంగ్యూ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

● ఆసుపత్రులలో వైద్యులు సిబ్బంది ఎల్ల వేళలా అందుబాటులో ఉండాలి ● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. టి. రఘునాథ స్వామి


సమావేశంలో మాట్లాడుతున్న డిఎం అండ్ ఎచ్ఓ రఘునాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): ప్రస్తుత పరిస్థితుల్లో డెంగ్యూ మహమ్మారి తీవ్రంగా ఉందని దీనిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లోని ప్రజావాణి సమావేశపు మందిరంలో సీజనల్ వ్యాధులను నిలువరించేందుకు.. డివిజన్ల ఉప వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు, ప్రోగ్రాం అధికారులు, ప్రాథమిక, పట్టణ వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్: టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ... డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల గురించి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదైన డెంగ్యూ కేసుల సంఖ్యను తెలుసుకోవాలని అన్నారు. దోమ కాటును నివారించడానికి తీసుకునే చర్యలలో భాగంగా వ్యాధి లక్షణాలు కనిపిస్తే, తక్షణమే వైద్య సేవలు పొందేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. డెంగ్యూ తీవ్రతను నియంత్రించేందుకు ప్రతి వైద్యాధికారి ముందుండాలని కోరారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాకాల దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సిన్లు, మందులు, ఫ్లూయిడ్స్, యాంటీ స్నేక్, యాంటీ రాబిస్ ఇంజక్షన్లు తగు మోతాదులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ, పల్లె దావఖాన లలోకి వెళ్లేందుకు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర, మల్కాజ్గిరి డివిజన్ల జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్: శోభారాణి, డాక్టర్: సత్యవతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్: సరస్వతి, డాక్టర్: గీత, డాక్టర్: మల్లీశ్వరి, డాక్టర్ చంద్రకళ డాక్టర్: కౌశిక్, డాక్టర్: వెంకట్,డా. నరేష్,డా.మంజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

# సమయపాలన పాటించని ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు

● అతని దుష్ప్రవర్తన తీరు పట్ల విచారణ వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు ● అధికారులు సిఆర్టీ ఉపాధ్యాయుడు రాజు నాయక్‌ను వెంబడి సస్పెండ్ చేయాలి : గ్రామస్తులు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నరాజ నాయక్‌ను విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు పాఠశాల ముందు బయటాయించి ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళితే ఆశ్రమ పాఠశాలలో సి.ఆర్.టి ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్న రాజు నాయక్ సమయ పాలన పాటించకుండా,ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని, తన దుష్ప్రవర్తనతో ఉపాధ్యాయ వృత్తికే ఆటంకం కలిగిస్తున్నాడని, పాఠాలు బోధించకుండా తన సొంత వ్యాపారాలపై మక్కువ చూపిస్తున్నాడని,పాఠశాల సమయంలో హాస్టల్ గదిలో నిద్రిస్తున్నాడని ఉపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం ఉపాధ్యాయుడు నిద్రిస్తున్న ఫోటోలు ,దుష్ప్రవర్తన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కాక ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న నవాబుపేట ఎస్సై విక్రమ్,చౌడాపూర్ మండల ఆర్ఐ లింగప్ప, రాము సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు సర్దిచెప్పి,పై అధికారులతో విచారణ జరిగేలా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమాచారం అందుకున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి ఆశ్రమ పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయ సిబ్బందిని,విద్యార్థులతో, గ్రామస్తులతో అభిప్రాయ వివరాలను సేకరించి స్పష్టమైన నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కి నివేదిక అందించి చర్యలు తీసుకుంటామని డిటిడిఓ కమలాకర్ రెడ్డి తెలిపారు.



# దమ్మాయిగూడలో సామూహిక రేబిస్ టీకా డ్రైవ్

రేబిస్ వ్యాక్సినేషన్‌పై మున్సిపల్ ప్రజల్లో అవగాహన కార్యక్రమం



వ్యాక్సినేషన్ డ్రైవ్‌పై అవగాహన కల్పిస్తున వైద్యబృందం.

కీసర,మేజర్‌న్యూస్:దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాక్సినేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహంచారు. ప్రజలు కుక్కకాటుకు గురి కాకుండా ప్రపంచ రేబీస్ డే పురస్కరించుకొని ఆర్.ఎస్.కె కుమారి సిఎఫ్‌వో సెల్ఫ్ డైరెక్టర్ – బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, వరల్డ్ వెటర్నరీ సర్వీసెస్ బృందం సహకారంతో సెప్టెంబర్ 15 నుండి సెప్టెంబర్ 29వ తేదీ వరకు సామూహిక రేబిస్ టీకా డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీధి కుక్కల పెంపుడు కుక్కల ప్రమాదవశత్తు కరిచిన రెబెల్ సోకకుండా ఉండేందుకు రేబిస్ వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీని రేబిస్ రహిత జోన్‌గా మార్చడానికి, రేబిస్ కారణంగా ఎటువంటి మానవ మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను అనుభవజ్ఞులైన పశువైద్యులు మరియు జంతు సంక్షేమ నిపుణుల బృందం నిర్వహిస్తుందని దాని వారు ఈ ప్రాంతంలోని 409 కుక్కలకు టీకాలు ఇప్పటికే వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి, కౌన్సిలర్లు వసుపతి రమేష్ గౌడ్, రామారం శ్రీహరి గౌడ్, ఆర్ఎస్‌కె కుమారి వైద్య బృందం, సానిటరి ఇన్స్పెక్టర్ ప్రభు, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిధులు వెంటనే విడుదల చెయ్యాలి

ఎంపిడివోకు వినతి పత్రం అందజేసిన పంచాయతీ సెక్రటరీలు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామపంచాయతీ నిధులు వెంటనే విడుదల చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో వివిధ రకాల పనులు నిర్వహించేందుకు నిధులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందిగా మారిందని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. కొన్ని నెలలుగా గ్రామపంచాయతీలకు నిధులు లేక పనులు నిర్వహించేందుకు సొంత డబ్బు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికే వేళల్లో ఖర్చులు చేశామని వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమం వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.



## మా శారధ ఆసుపత్రిలో బీజేపి నాయకుల రక్తదాన శిబిరం


రక్తధానం చేస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని మా శారధా ఆసుపత్రిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు చరణ్ రెడ్డి ఆద్వర్యంలో బీజేపి నాయకులు రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిభిరానికి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరైనారు. మా శారద ఆసుపత్రి వైద్యులు డా. రాజశేఖర్ సమక్షంలో ఈ రక్తధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదాన కార్యక్రమంలో యువకులతో పాటు నాయకులు పెద్ద ఎత్తున హాజరైనా రక్తదానం చేశారు. రక్తధానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లింలు యువకుల ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): మిలాద్ ఉన్ నబీ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ముస్లింలు యువకులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీ ఈ నెల 16 న నిర్వహించి వలసిన ర్యాలీని వినాయక నిమజ్జనాలు ఉన్న నేపథ్యంలో వాయిదా వేసి శుక్రవారం వికారాబాద్ పట్టణంలో ఆలంపల్లి నుండి ప్రధాన వీధుల గుండా ర్యాలీని నిర్వహించారు.

## స్వచ్ఛతా హీ 2024 కార్యక్రంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

● పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
● బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): స్వచ్ఛతా హీ 2024 కార్యక్రంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బోడుప్పల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటి మేయర్ 2 డివిజన్ కార్పోరేటర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ అన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేది వరకు స్వచ్ఛత హీ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారులను కార్మికులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న అనంతంరం వారు మాట్లాడుతూ ప్రజోపయోగ భవనాలు, చుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకుంటే ఎలాంటి రోగాల భారీన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంట్లో చెత్తను తడి పొడి చెత్తను వేరు చేసి వేయాలని, చెత్త వినియోగంతో సేంద్రీయ ఎరువులను తయారు చేస్తూ మొక్కలకు ఉపమోగించడంతో వాటికి ఎంతో మేలు జరుతుందని అన్నారు. స్వచ్ఛతా హీ యొక్క ప్రాధాన్యతను ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన పెంపుదింస్తున్నామని, ప్రతీ ఒక్కరు స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మనుషుల అక్రమ రవాణాను నిరోధించడం అందరి భాధ్యత

★ఏపీఎం కవిత, ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20) మనుషుల అక్రమ రవాణా నిరోధించడం మన అందరి బాధ్యత అని ఏపీఎం ఆర్ కవిత ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి తెలిపారు శుక్రవారంప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మనుషుల అక్రమ రవాణా పైన  అవగాహనా కార్యక్రమంలో భాగంగా కందుకూరి ఎంపీడీవో సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి ఏటీఎం మాట్లాడుతూ.... ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉందని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు దీని పైన అవగాహనా కలిగి ఉండాలని ముఖ్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు అని అన్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికీ అవగాహనా కల్పించి రక్షించాలని సూచించారు.  ఈ అక్రమ రవాణాకు మరియు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 28200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి మేడం  మాట్లాడుతూ... సమాజం లో జరుగుతున్న అక్రమ రవాణా ను అరికట్టడం లో అందరు భాగస్వామ్యం కావాలని, ప్రతి గ్రామాలలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు. అక్రమ రవాణాకు గురి అయినా పిల్లలను శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ మరియు లైంగిక దోపిడీ కి అమ్ముతున్నారని తెలిపారు. నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు, అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురి అయినా సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు. ప్రతి గ్రామం పరిధిలో అవగాహనా కల్పించి జాగ్రత్త గా ఉండాలని చెప్పారు. ఈ లైంగిక వ్యాపారానికి పేద, మధ్య తరగతి, మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశ తో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహలకు అమ్ముతున్నారని, అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారని వివరించారు. ఈ శిక్షణలో విలేజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్ కి  లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో ప్రజ్వల  ,అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ శివ, సుప్రీయ, అంబర్ సింగ్,సీసీ లు, వీఓఏ లు మరియు పాల్గొన్నారు.

# ప్రజోపకారానికి ఉచిత వాటర్‌ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం

★బండోనిగూడలో కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

★కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి





నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): ఉన్నంతలో పరులకు మేలు చేయాలన్న తలంపుతో కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య ప్రజలందరికి ఉపయోగపడేలా ఉచిత వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయడం అభినంధణీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం, నీటి దానం అత్యంత విలువైనవని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం బండోనిగూడ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సుల బుచ్చయ్య సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఉచిత వాటర్‌ప్లాంట్‌కు శుక్రవారం  ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.  ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై లాంఛనంగా వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ లేకున్నా ప్రజాసేవలో నిమగ్నమై ప్రజల దాహార్తి తీరుస్తున్న పసుల బుచ్చయ్య సేవలు అభినందనీయమని కొనియాడారు. పల్లెలు గ్రామాలు అని హంగులతో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహిళ సంఘాల కోరిక మేరకు త్వరలోగ్రామంలో మహిళ సమాఖ్య భవనాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు  ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ తహశీల్దార్ రాజేశ్వర్, స్థానిక నాయకులు, మాజీ ఎంపిపి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ మాజీ డైరెక్టర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 20): కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్ గానుపేట రాములమ్మ అనారోగ్యం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి శుక్రవారం కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామానికి చేరుకుని భౌతకకాయానికి నివాళ్ళు అర్పించి మాజీ సర్పంచ్  గానుగుపేట అంజయ్య, సొసైటీ డైరెక్టర్ గానుగుపేట అంజమ్మ, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు లక్ష్మీనర్సింహరెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, జ్యోతి చంద్రశేఖర్,నాయకులు బర్కం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

– మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): వివిధ తగాదాలతో పోలీసు కేసులు నమోదై రాజీ పడదల్చుకున్నవారికి జాతీయ మెగా లోక్ అదాలత్ సదావకాశమని మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఐ. జగదీష్ తెలిపారు. ఆమనగల్లు న్యాయస్థానంలో ఈనెల 18నుండి 28వ తేది వరకు జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం సి.ఐ జగదీష్ లోక్ అదాలత్ వివరాలను వెల్లడిస్తూ దొంగతనాలు, ఘర్షణలు, యాక్సిడెంట్లు, క్రిమినల్ కేసులతో పాటు సివిల్ కేసులు, భూములు, కుటుంబ తగాదాల వంటి కేసులు నమోదై న్యాయస్థానాన్ని ఆశ్రయించినవారు రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ప్రతికారానికి పోకుండ ప్రజలంతా స్నేహభావంతో మెలగడానికి జాతీయ మెగా లోక్‌అదాలత్ దోహదం చేస్తుందని ఈ సందర్భంగా సి.ఐ అభిప్రాయపడ్డారు. చట్టసమ్మతమైన రీతిలో తమ వివాదాలు పరిష్కరించుకోదల్చుకున్నవారందరు జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను సద్వినీయోగం చేసుకోవాలని సి.ఐ జగదీష్ కోరారు.

# వైద్యులు దేవుడితో సమానం..!

– వైద్య, ఆరోగ్య శాఖ సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ :వైద్యులు ప్రత్యక్ష దైవంతో సమానమని, ప్రమాదాలు, అనారోగ్యం భారిన  పడిన వారికి చికిత్స చేసి బ్రతికించే మరో బ్రహ్మగా వైద్యులు ఉంటారరని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం  పట్టణంలోని ఎంపిడివో సమావేశ మందిరంలో డివిజన వైద్య ఆరోగ్య శాఖ సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటుగా డిఎంహెచ్‌వో వెంకటేశ్వర రావు, మాతాశిశు సంరక్షణాదికారి పూనమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేద ప్రజలే ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా వస్తుంటారని , వారికి సరైన అవగాహన కల్పించి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. కొంతమంది ప్రైవేటు ఆసుపత్రుల వారు వైద్యం పేరుతో పేదలను దోచుకోవడం బాధాకరమన్నారు. గ్రామీణ స్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశాలకు సరైన జీతభత్యాలు లేవని ఈ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఈ సరందర్భంగా తెలిపారు.

అప్రమత్తంగా ఉండండి – డిఎంహెచ్‌వో

గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్‌వో వెంకటేశ్వర రావు తెలిపారు. వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచిందని, ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ప్యూటీ డిఎంహెచ్‌వో విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న ఉచిత స్క్రీనింగ్ శిబిరం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 20) ః ఈనెల 22వ తేదిన(ఆదివారం) ఇప్పా ఫౌండేషన్ కిమ్స్ ఫౌండేషన్‌తో కలిసి ఉచిత జిఐ(జీర్ణ వ్యవస్థ) క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విమలాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.  ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామ శివారులో గల ఎస్ఎల్‌వి కన్వెన్షన్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచిత స్క్రీనింగ్ శిబిరంలో స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. స్క్రీనింగ్ చేయించుకునేవారు కాళీ కడుపుతో రావడం మంచిదన్నారు. ఈ శిబిరంలో యూజిఐ ఎండోస్కోపి, అల్ట్రాసౌండ్ అబ్డోమెన్, సిగ్మా డిస్కోపి, ప్రాక్టోస్కోపి, ఈసీజీ, 2డి–ఎకో, ఎక్స్–రే, సిబిపి, లివర్ పంక్షన్ టెస్ట్, సిరమ్ క్రియాటినిన్, ఆర్‌బిఎస్, హెసివి తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మణికొండలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం





మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 20)ః మణికొండలో మున్సిపల్‌లోని 3వ వార్డు పంచవటి కాలనీ యందు ధాశరధి కృష్ణమాచార్య పార్కు యందు మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆద్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని చెత్తను క్లీన్ చేయడం జరిగింది. పిచ్చమెక్కలను తొలగించి మంచి మొక్కలను నాటడం జరిగింది. అనంతరం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి దోమల నివారణకు కావల్సిన చర్యలు తీసుకొవాల్సిన అవసరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, అధికారులు ఎఈఈ. సంజయ్, కౌన్సిలర్ నవీన్, ఈఈ. సంపత్, సంబంధిత అధికారులు, బిల్ కలెక్టర్స్ మరియు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ అత్యవసర సమావేశంలో వివిధ పనుల నిమిత్తం

### రూ.31.5లక్షల నిధులకు ఏకగ్రీవ ఆమోదం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 20) : వినాయక నిమజ్జనం, స్వచ్ఛతహి సేవా, బతుకమ్మ కార్యక్రమాలకు నిధుల కేటాయింపుల కౌన్సిల్ అత్యవసర సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్మన్ కొండల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో 31లక్షల 50వేల రూపాయల నిధులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఇందులో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి 9.5లక్షలు, బతుకమ్మ పండుగ ఉత్సవాల నిర్వాహణకు 9లక్షలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏదులాబాద్ లక్ష్మీ నారాయణ చెరువు వద్ద వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తుల పలు సౌకర్యాల నిమిత్తం 10లక్షలు, కోతులు కొండ ముచ్చులు పట్టివ్వడానికి 3లక్షల కేటాయించినట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, సుర్వి సుధాలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, బద్దం మమత జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ మహిపాల్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు.

# వైద్యుల నిర్లక్ష్యానికి గేదె మృతి



మృతి చెందిన గేదు వద్ద రైతులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): పశువుల డాక్టర్ నిర్లక్ష్యానికి గేదె మృతి చెందిన సంఘటన వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పశువైద్యశాలలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... ఆలంపల్లి గ్రామానికి చెందిన రవి వద్ద ఉన్న గేదె అనారోగ్యభారిన పడింది. దీంతో అతను శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో వికారాబాద్ పట్టనంలోని పశువైద్యశాలకు తీసుకువచ్చారు. ఉదయం నుండి సాయంత్రం అతను డాక్టర్ కోసం ఎదురుచూడగా వారు సాయంత్రం వరకు రాకపోవడంతో గేదె మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యానికి తమ గేదె మృతి చెందిందని రైతు రవి మండపడ్డారు. గేదె విలువ సుమారు 90 వేల వరకు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ స్పందించిన తమను ఆదుకోవాలని కోరారు.

# ఇంగ్లీషు భాషపై పట్టు సాధనకు కృషి చేయాలి

● మండల విద్యాధికారి చంద్రప్ప




ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ చంద్రప్ప.

కోటపల్లి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో ఇంగ్లీషు భాషపై పట్టు సాధన చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి చంద్రప్ప తెలిపారు. శుక్రవారం కోటపల్లి మండల విద్య వనరుల కేంద్రంలో 65 మంది ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు ఓరియంటేషన్ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శిక్షణ శిబిరంలో కోఆర్డినేటర్లు నేర్పించిన విషయాలను సులభతరంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని, విద్యార్థులకు బోధించే ముందు ఉపాధ్యాయులు సమీక్షించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీషు భాష సాధన కోసం సరళ పదాలతో విద్యార్థులకు అనువైన పద్ధతిలో నేర్పించడం కోసమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి విద్యార్థులు ఆంగ్లంపై మక్కువ పెరిగి ఆంగ్లం పట్ల భయం తొలగి పాఠశాల కు ఆసక్తితో రావడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ అరుణ్ కుమార్, రిసోర్స్ పర్సన్ జయశ్రీ, నరేష్, అఖిల, లావణ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

● డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేతలు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుండి చిన్న గేటు వరకు గత పాలకులు ఒకపక్క రోడ్డు వేసి మరోపక్క వదిలేశారు. దీంతో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవ తీసుకొని ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని చెప్పడంతో శుక్రవారం సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రజా సమస్య తన సమస్యగా భావించి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశం, మాజీ ఎంపిటిసి చెలిమెల ఆనందం, మండల నాయకులు మైపాల్ రెడ్డి, రమేష్, నరసింహులు, మోత్కూర్ వెంకటేష్, సేవాలాల్ సేన తాలుక అధ్యక్షుడు భాస్కర్ నాయక్, నాయకులు కృష్ణయ్య, భాను, వెంకటయ్య, అమృతయ, రాము, మొగులయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలలో మౌళిక వసతుల కల్పన కృషి

● రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రియాజ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 20) : గ్రంథాలయాలలో మౌళిక వసతుల కల్పన కృషి చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రియాజ్ తెలిపారు.వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రియాజ్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాఠకులు, విద్యార్థులు, ఉద్యోగార్థులకు పోటి పరీక్షలకు సన్నద్ధం కావడానికి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పోటీ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో సలహాలు, సూచనలు చేశారు. జాబ్ కాలెండర్ ప్రకారం నోటిపికేషన్లు వస్తాయని, చక్కని ప్రణాళికతో స్కూలు, ఇంటర్ పుస్తకాలు, జనరల్ పుస్తకాలు చదవడం ద్వారా లబ్ధి పొందుతారని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలలో వికారాబాద్ కేంద్ర గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని చెప్పారు. ఉద్యోగార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రియాజ్.

## పోలీసు ఉన్నతాధికారులతో గురునాథ్‌రెడ్డి సమావేశం



పోలీసు ఉన్నతాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 20): రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం హైదరాబాద్‌లో తన కార్యాలయంలో పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ హోదాలో మొదటి సారిగా ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలోని పోలీస్‌స్టేషన్ల ఆధునీకరణ, మౌళిక సదుపాయాల కల్పనకు చర్చించారు. ఈ సందర్భంగా కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి పలువురు రాష్ట్ర స్థాయి పోలీసు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సమావేశంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్త, పోలీసు ఉన్నతాధికారులు నాగిరెడ్డి, సౌమ్య మిశ్రా, రమేష్, తులసీధర్, ఆర్‌సీ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్.



సమావేశానికి హాజరైన మండల అధికారులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20):ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మిషన్ భగీరథ, కరెంట్, ఎల్పిజి గ్యాస్ వంటి పథకాల గురించి పంచాయతీ అధికారులతో చర్చించారు. ఇలాంటి అవకతవకలకు చోటు ఇవ్వకుండా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, కుల్కచర్ల తహసిల్దార్ మురళీధర్, చౌడపూర్ తహసిల్దార్ ప్రభులు, మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## వన్ నేషన్–వన్ ఎలక్షన్ అంటే

# రాహుల్‌కు భయం ఎందుకు?

● ప్రాంత అభివృద్ధి కోసం 24న స్పీకర్ ప్రసాద్ కుమార్ తో కలిసి కేంద్ర మంత్రి గడ్కారిని కలుస్తా ● హైడ్రాలో నాలుగు ఆరోపణలు, రెండు అనుమానాలు ● హైడ్రాతో కాంగ్రెస్ పార్టీకే నష్టం ● తాండూరు కంది బోర్డు కన్న కందికి మద్దతు ధర వస్తే బాగుంటుంది ● 100 కోట్లతో టూరిజం అభివృద్ధి ● అప్పా నుంచి మన్నెగూడ రోడ్డు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు ● విలేకర్ల సమావేశంలో చేవెళ్ల ఎంపీ, పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 20)ః వన్ నేషన్– వన్ ఎలక్షన్ అంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి భయమెందుకని చేవెళ్ల ఎంపీ, పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మా శారదా ఆసుపత్రిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు చరణ్ రెడ్డి ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారికీ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...., చేవెళ్ల పార్లమెంట్ ను అభివృద్ధి చేయాలన్నదే తన కల అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో గెలిచిన 3 రోజులకే రైల్వే సమస్యలు రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసికెళ్లినట్లు చెప్పారు. జూంటుపల్లి ప్రాజెక్టు, కోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధి చేసి రైతుల పొలాలకు నీరు అందించడం జరుగుతుందన్నారు. కోటపల్లి ప్రాజెక్టుకు రూ. 100కోట్లు కేంద్రంతో మాట్లాడి తీసుకువచ్చినట్లు తెలిపారు. అనంతగిరిని టూరిజంతో ముందుకు సాగిస్తామన్నారు. వికారాబాద్‌లో ఎన్సిసి కార్యాలయం, నాగారంలో టెలి కమ్యూనికేషన్ టవర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఏకలవ్య ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల తెస్తామన్నారు. గ్రామాలలో రోడ్లు బాగుచేసేందుకు తన నిధులతో సిసి రోడ్లు, గ్రామ సడక్ యోజన ద్వారా ప్రతి పల్లెకు రోడ్లు వేస్తామని అన్నారు. ఎంఎంటిఎస్ రైల్ ను మొదటగా శంకర్ పల్లి వరకు తెచ్చేలా కృషి చేస్తానని, ఆ తర్వాత వికారాబాద్ వరకు తీసుకు రావడానికి కృషి చేస్తానని చెప్పారు. వికారాబాద్ చుట్టూ రైల్వే ట్రాక్స్ ఉన్నాయని దాని వల్ల ఇబ్బందులు తలెత్తు తున్నాయని గ్రహించి గంగారం, రామయ్య గూడ రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేయాలని అన్నారు. దేశ వ్యాప్తంగా పార్లమెంట్ లో క్రోదాం పెరుగుతుందని, ఒకప్పుడు పార్లమెంట్ సరదా, సన్నివేషాలతో ఉండేదని గుర్తు చేశారు. దేశ ప్రధాని మోడీ కావడంతో అఖండ భారత్ లో వన్ నేషన్, వన్ ఎలక్షన్ తీసుకువస్తుంటే కొందరు కాంగ్రెస్, ఎంఐఎం వారు వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. పేద ముస్లిం లకు అన్యాయం చేస్తున్న వక్ఫ్ బోర్డును రద్దు చేయాలని, ఈ చట్టం అప్పటి కాంగ్రెస్ చేసిన కుట్రే అన్నారు. బీజేపీకి పూర్తి స్థాయిలో ప్రజల మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, బీజేపీ వికారాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు, నాయకులు విజయభాస్కర్ రెడ్డి, కేపీ రాజు, శివరాజ్, రాజశేఖర్, పాండు గౌడ్, రాములు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అజమాయిషీ లేకుండా అభివృద్ధి చేసుకోండి

● అమ్మదయతో అంతా మంచే జరుగుతుంది
● ఆద్యాత్మిక కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చుదిద్దుకుందాం
● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ :

ఆలయ పాలకమండలి సభ్యులంతా దర్మకర్తలు, ఇతరులపై ఆజమాయిషీ చలాయించకుండా అందరి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు పోవాలని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట అంబాభవాని మాత దేవాలయం నూతన పాలకవ ర్గ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆలయ ఈవో శివ కుమార్ నూతన పాలకవర్గ కమీటీ చైర్మెన్ ముత్యాల రాజు, డైరక్టర్‌లుగా ఆంజనేయులు, వెంకటరామిరెడ్డి, నరేశ్, కమలాకర్, అమృత, భవాని శంకర్‌లతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన అంబాభవానీ ఈఆలయాన్ని సమిష్టిగా కలసి అభివృద్ధి చేసుకుందామన్నారు. ఇంతకాలం ఆలయం అభివృద్ధి చెందకపోవడం బాధాకరమైన విషయమని, నూతన కమిటీ చిత్తశుద్ధితో పనిచేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఆలయ కమిటీ చైర్మెన్ ఎంపిక విషయంలో గ్రామస్థులదే తుది నిర్ణయమని, పార్టీలకు అతీతంగా ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఇప్పటికే సిజిఎస్ నిధులు రు. 50 లక్షలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరో కోటి రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన పాలక కమిటీ చైర్మెన్, సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు.

**అద్బుతంగా తయారు చేసుకుందాం – మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి...**

అంబాభవాన్ని ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప రెడ్డి అన్నారు. అమ్మవారి భక్తులు ఆలయ అభివృద్ధిలో పాలు పంచుకోవడానికి సిద్దంగా ఉన్నారన్నారు. హైదరాబాద్‌లోని కాటేదాన్ తరువాత అంత మేర ఇండస్ట్రీయల్ జోన్‌లో ఉన్న ఈ ఆలయానికి సేవలు అందించేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుంటారని అన్నారు. అమ్మవారి దయవల్ల అం దరికీ మంచే జరుగుతుందని, ఆలయ అభివృద్ధికి ముందస్తుగా ఓ ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు శ్యాం సుందర్ రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ నరేందర్, మండల పార్టీ అధ్యక్షు లు శ్రీకాంత్‌రెడ్డి, హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీశైలం, గున్న భీమ య్య, రాజు, శ్రీపాదరెడ్డి, రాజు, నారం పెంటారెడ్డి, బాబా అలీ, వీరేశం పాల్గొన్నారు.



# నాన్‌వెజ్ మార్కెట్ యాజమాన్యంతో కమిషనర్ సమావేశం

మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 20)ః మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో చికెన్, మటన్ షాపు యాజమాన్యాలతో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికెన్ మటన్ నుండి వస్తున్న వ్యర్థాలను రొడ్డుపై ఇష్టానుసారంగా పడవేయరాదని తెలిపారు. ఒకవేళ అలా వేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, ఈఈ సంపత్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు కన్హాశాంతి వనానికి సి.ఎం రేవంత్‌రెడ్డి రాక

● అంతర్జాతీయ యూత్ సెమినార్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతివనాన్ని శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సందర్శించనున్నట్లు రామచంద్ర మిషన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కన్హాశాంతి వనంలో నిర్వహించే అంతర్జాతీయ యూత్ సెమినార్‌లో సి.ఎం పాల్గొంటారని వారు పేర్కొన్నారు. కాగా తొలిసారిగా ముఖ్యమంత్రి కన్హాశాంతి వనాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి


● మండల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని వినతి


మంత్రి సీతక్కతో పాలు ఎమ్మెల్యే, స్థానిక నాయకులు

యాలాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20)ః మండల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో గ్రామలలో రోడ్లులు వేసిన బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనతో పాటు యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డీ, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జెక్కేపల్లి అమృతప్ప తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొగులయ్య పాల్గొన్నారు.

## భావ తరంగాలు పుస్తకావిష్కరణ

● ఆవిష్కరించిన సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ




మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నివాసముండే రచయిత మధుమోహన్ ఉదయగిరి రచించిన బావతరంగాల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి జాతీయ ఉత్తమ సినిగేయ రచయిత అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ పాల్గొని మధుమోహన్ ఉదయగిరి రచించిన భావ తరంగాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. తన జీవిత అనుభవాలను గుర్తు చేసుకుంటూ గుడిపాటి వెంకటాచలం, సిరివెన్నెల, వేటూరి వంటి వివిధ కవులు జీవితంలో వారు పడిన శ్రమ, వారు రాసిన కవిత్వాలు కథలు సమాజాన్ని ఎంతగానో ప్రతిబింబ చేశాయని అన్నారు. అలాగే ఈ పుస్తకం హృదయాన్ని మలుచుకునే విధంగా ఉంది అని అన్నారు. ఈ పుస్తకం ధారావాహికంగా ఉండాలని ఆశిస్తూ రచయిత మధుమోహన్ ఉదయగిరి మరిన్ని కవితలు పాటలు రాయాలని ఆకాంక్షించారు. అనంతరం పుస్తక రచయిత మధుమోహన్ ఉదయగిరి మాట్లాడుతూ... సమాజంలో ఉన్న రుగ్మతులు అసమానతలు గురించి ఎక్కువగా పుస్తకాలు రాశానని, వాస్తవిక జీవిత అనుభవాలు, జీవితంలో తాను అనుభవించిన సంఘటనలు, ఉద్యమాలలో జరిగిన సంఘటనలు పుస్తకంలో రాశానని అన్నారు.



# స్వచ్ఛతా కార్యక్రమాలలో ప్రజలంతా భాగస్థులు కావాలి

## ★మండలంలోని వివిధ గ్రామపంచాయతిలను సందర్శించిన ఎంపిడిఓ కుసుమమాధురి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 20): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని కాంక్షించి అమలుచేస్తున్న స్వచ్ఛతా కార్యక్రమాలలో ప్రజలంతా భాగస్థులు కావాలని ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధురి కోరారు. మానవ అక్రమ రవాణా, విక్రయం నిషేధమని ప్రతి ఒక్కరు దానిని అరికట్టేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో స్వచ్ఛత ఏ కార్యక్రమంపై వివోఏ లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఎంపిడిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతపై వారికి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మండలంలోని శంకర్ కొండతాండ, పులుగోనిపల్లి తాండ, ఆకుతోటపల్లి, సీతారాంనగర్ తాండలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పర్యటనలో గ్రామాలలో ప్రభుత్వ మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగించుకోవడంలేదని గుర్తించిన ఎంపిడిఓ వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. సీతారాంనగర్ తాండకు విచ్చేసిన ఎంపీడీవోకు గిరిజన మహిళలు తమ సాంప్రదాయ దుస్తులను బహుకరించారు. స్వచ్ఛత కి సేవా కార్యక్రమంలో భాగంగా ఆకుతోటపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛ గ్రామం ఉద్దేశంతో పెయింటింగ్ కాంపిటీషన్, స్లోగన్స్ రైటింగ్ నిర్వహించినట్లు ఆమె వివరించారు.



డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు నిర్వహించే వివిధ స్వచ్ఛత కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపిడిఓ కుసుమమాధూరి కోరారు. ఆయా గ్రామాలు, తాండాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఎంఈఓ సర్దార్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు, మండల మహిళా సమాఖ్య, గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 20): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆమనగల్లు మండలం శంకర్‌కొండ తాండ గ్రామపంచాయతిలో అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలను నరికినవారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం గ్రామ కార్యదర్శి విజయ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్లాంటేషన్‌లో పెద్దపెద్ద 30 గుల్‌మోహర్ చెట్లు నరికి వేసినట్లు ఆమె పేర్కొన్నారు. మొక్కలు నరికిన నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్యదర్శి విజయ సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్.ఐ వెంకటేష్ లకు ఇచ్చిన ఫిర్యాదులోకోరారు.

# విశ్వబ్రాహ్మణులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పించాలని సీఎంకు వినతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 20): విశ్వ బ్రాహ్మణులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పించాలని కందుకూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తల్లోజు సాయికుమార్ సీఎం రేవంత్‌రెడ్డికి విన్న వించారు. ఈ సందర్భగా సీఎంను మర్యా దపూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ... విశ్వ బ్రాహ్మణులకు వృత్తి ద్వారా జీవించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని వారిని తగిన చేయూత అందించి వారి బాగోగులు పట్టించుకోవాలని కోరినట్లు తెలిపారు. అన్ని వృత్తులు ఆదుకుంటామని వారికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# లచ్చిరెడ్డి తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీలో చేరిన స్టేట్ ఎంప్లాయీస్ స్పౌజ్ ఫోరం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న లచ్చిరెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ స్పౌజ్ ఫోరం చేరుతున్నట్టు తెలియజేసింది. లచ్చిరెడ్డి నాయకత్వంపై ఉన్న పూర్తి విశ్వాసం,ఆయన క్రియాశీల కార్యదక్షత తెలంగాణ ఉద్యోగ వర్గానికి మార్గనిర్దేశం చేయనుంది. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు తెలంగాణ ఎంప్లాయీస్ జాక్ మాత్రమే సరైన వేదిక అని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పౌజ్ ఫోరం నాయకులు తెలియజేశారు. దంపతులైన ఉద్యోగుల హక్కుల కోసం..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల్లో వేలాదిమంది దంపతులు ఉన్నారు. భర్త ఒక చోట పనిచేస్తుండగా, భార్య మరొక చోట విధుల్లో ఉన్నారు. దంపతులుగా ఉన్న ఉద్యోగుల హక్కులు, వాటి పరిరక్షణ, ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ దంపతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డికి వివరించారు.అన్ని విషయాలను సావధానంగా విన్న ఆయన సానుకూలంగా స్పందించారు. దంపతులైన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్తానని, సత్వర పరిష్కారానికి తెలంగాణ ఎంప్లాయీస్ జాక్ వేదిక ద్వారా తనవంతు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్పౌజ్ ఫోరం సభ్యులు చైర్మన్ లచ్చిరెడ్డిని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, చంద్రకంటి శశిధర్, తెలంగాణ స్పౌజ్ ఫోరం స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.వివేక్, జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, రాష్ట్ర కోఆర్డినేటర్ సోమయ్య నరేష్, విజయలక్ష్మి, వనజ, షహనాజ్‌లతో పాటు పలు జిల్లాల నుంచి తరలివచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ భాగాయత్ లో 20 న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహో త్సవాన్ని ఉప్పల్ భగాయత్ లోని విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన ప్రాంగణంలో ఆదివారం, 22 వ తేదీన, నిర్వహిస్తున్నట్టు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ తెలిపింది. 22 న ఉదయం 7 గంటలకు గణపతి పూజ, అఖండ ప్రతిష్ట, కలశ స్థాపనతో ఈ యజ్ఞం ప్రారంబమవుతుందని తెలిపారు. అనంతరం ధ్వజారోహణం, విశ్వకర్మ భగవానుడికి అభిషేకం, పల్లకి సేవ ఉంటుంది. ఈ సందర్బంగా విశ్వకర్మ కళాకారులచే రూపొందిన హస్తకళా ప్రదర్శన ఉంటుందని, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని మహోత్సవ కమిటీ తెలిపింది. ఈ యజ్ఞానికి రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి, కేంద్ర బీసీ కమీషన్ మాజీ సభ్యులు ఆచారి, రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, దాసోజు శ్రవణ్, ఉపేంద్ర చారి, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణఆత్మగౌరవ భవనం చైర్మన్ లాలుకోట వెంకటా చారి, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందర్ తదితర ప్రముఖులందరూ పాల్గొంటారని విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ తెలియచేసింది. విశ్వకర్మ యజ్ఞ కమిటీ చైర్మన్ బొడ్డుపల్లి రవి ప్రశాంత్, ఉపాధ్యక్షులు అన్నదాన కర్త చొప్పదండి రామకృష్ణ, కోశాధికారి మహేశ్వరం సూర్య ప్రకాష్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరు రాఘవా చారీ లు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సమాజం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కమిటీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# గాయత్రీనగర్ సీనియర్ సిటిజన్ ఫోరం ఏకగ్రీవ ఎన్నిక



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ కాలనీ సీనియర్ సిటిజన్ భవనంలో జరిగిన సీనియర్ సిటిజన్‌ల సమావేశంలో సీనియర్ సిటిజన్ ఫోరంను ఎన్నుకున్నారు. 2 సంవత్సరాల కాలపరిమితి (2024-2026) కొరకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సభ్యులు ఆమోదించిన ప్రకారం ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ సిటిజన్ ఫోరానికి అధ్యక్షులుగా కె. సూరిబాబు, ఉపాధ్యక్షులుగా జి.వి. గణేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆకుతోట విఠల్‌గుప్త, జాయింట్ సెక్రెటరీగా కె .జి. వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చిన్నా పాములేటి, చీఫ్ అడ్వయిజర్‌గా టి.వి.ఎస్. రాజు, లీగల్ అడ్వయిజర్‌గా హన్మంతరావు, కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్‌రావు, ఓ. నాగేశ్వర్‌రావు, యలమర్తి వరప్రసాద్, ఆదిశేషుబాబు, పద్మావతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# చట్టం మాత్రమే కాదు ప్రతీ పౌరుడి హక్కు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా వ్యవహరించాలని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం. సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి, పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు, జరిమానాలను విధించే విదంగా పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి.వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

# రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రి పొంగులేటి భేటి

## - సచివాలయంలో శనివారం ఉదయం 11గంటలకు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు రెవెన్యూ శాఖను, ఉద్యోగులను గత ప్రభుత్వం చీమలను చూసినట్టుగా చూసింది. అనేక రకాలుగా బద్నాం కూడా చేసింది. చివరకు రెవెన్యూ శాఖకే ఉనికినే దెబ్బ తీస్తూ అస్తిత్వాన్నే కోల్పోయేలా చేసింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ ఉద్యోగుల సమస్యలతో పాటు రెవెన్యూ శాఖ బలోపేతానికి కృషి జరుగుతుంది. అందులో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఉదయం 11గంటలకు (21.9.24) రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో భేటి కానున్నారు. సచివాలయంలో మంత్రి, ఉద్యోగ సంఘాల నాయకులు భేటి కావడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం.

# గండిగూడలో 111కి విరుద్ధంగా కొనసాగుతున్న వెంచర్లు

▶▶ ఎమ్మార్వో హెచ్చరికను పట్టించుకోని వెంచరు యాజమాన్యం ▶▶ పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు





శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) శంషాబాద్ మండలం ఘ్యాంసియగూడ, గండిగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో భారీ స్థాయిలో అనుమతి లేకుండా అక్రమ వెంచర్లు కొనసాగుతున్నాయి. గండిగూడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 25, 26లో 111జీఓకి విరుద్ధంగా కొందరు బడా రియల్ వ్యాపారులు భారీ స్థాయిలో వెంచర్లు కొనసాగుతున్నారు. ఈ వెంచర్లపై స్థానికులు మండల రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో తూతూమంత్రంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. అయినా అధికారులను వివరణ కోరగా... ఆ వెంచర్లలో జరుగుతున్న పనులను నిలిపివేశాము వాటికి నోటీసులు జారీ చేశామని అధికారులు చెబుతున్నారు. తహసీల్దార్ స్వయంగా పర్యవేక్షించి పనులు నిలుపు చేస్తు... ఒకవేళ అనుమతి లేకుండా పనులు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అయినా ఎమ్మార్వో మండల అధికారుల హెచ్చరికలు పట్టించుకోకపోగా యధావిధిగా యధేచ్ఛగా వెంచరు పనులు కొనసాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వారి కనుసన్నలోనే వెంచరు పనులు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ మండల రెవెన్యూ అధికారుల అండదండలతోనే పనులు వేగంగా కొనసాగుతున్నాయనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాగే పనులు కొనసాగితే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు అంటున్నారు.

# కోలాహలంగా గణనాథుల నిమజ్జనం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 20): కందుకూరు మండలంలో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు గురువారం రాత్రి భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనానికి తరలివెళ్లారు. దెబ్బడగూడ గ్రామంలో గణనాథులు కోలాటాలు, డీజే సౌండ్‌తో మహిళలు, యువతియువకులు నృత్యాలతో గంగమ్మ ఒడికి గణనాథులు వెళ్లారు. వివేకనంద యువజన సంఘం అధ్యక్షులు కళ్లెం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ ప్రసాదం వేలంలో కళ్లెం జంగారెడ్డి కుమారులు యద గిరిరెడ్డి, రవీందర్‌రెడ్డిలు 2 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి, రవికాంత్‌రెడ్డి, కృష్ణ సేట్, రాజేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్ గుప్త,

★దెబ్బడగూడలో వేలంలో లడ్డూ ప్రసాదం 2 లక్షలు




భూమిరెడ్డి, చెన్నారెడ్డి, రామ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, కొలను విగ్నేశ్వర్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

★ బాచుపల్లి గ్రామంలో యువసేనా యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలు అందుకున్న వరసిద్ది వినాయకుని లడ్డూ ప్రసాదం వేలం పాటలో ఎగిరిశెట్టి నరేష్ 51 వేల రూపాయలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు ఎర్ర కిరణ్, మాజీ ఎంపీటీసీ గుండాల



సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

★అగర్‌మియాగూడలో శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని లడ్డూ ప్రసాదం వేలం పాటలో అందె రాములు యాదవ్ 54 వేలకు దక్కించుకున్నారు. హుండీ 15 వేల 500 వందలకు అందె యాదయ్య యాదవ్ దక్కించుకున్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అందె ప్రవీణ్ యాదవ్, మహేందర్, జైపాల్, జంగయ్య, నరేష్, శ్రీను, బాలకృష్ణ, బెల్లి తరుణ్, అజయ్, కార్తిక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ, అవగాహన విద్యార్థులకు ఎంతో అవసరం





కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): విద్యార్థులకు స్వచ్ఛత హి సేవ గురించి అవగాహన ఎంతో అవసరమని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తేదీ నుండి ప్రారంభించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు లో భాగంగా శుక్రవారం మండలంలోని కేశంపేట, వేముల్ నర్వ, సంతాపూర్, కొనయిపల్లి , మరియు కొత్తపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛత మీద వ్యాసరచన, మరియు చిత్రలేఖనం ,పోటీలు ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగినది



అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ప్రతిభా, పాటలను ప్రదర్శించారు. మరియు వేముల్ నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహుమతి ప్రధాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ మనోహర్ , ఎంపీఓ కిష్టయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, చంద్రశేఖర్, విద్యార్థులు పంచాయితీ కార్యదర్శి, జగన్, పలు పాఠశాలలలో




విద్యార్థులు పాల్గొన్నారు. కేశంపేట గ్రామంలో స్వచ్ఛత హి సేవ సెల్ఫీ పాయింటు ఏర్పాటు చేయడం జరిగినది. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో డ్రైడే పాటించడం జరిపించామని ఎంపీడీవో తెలిపారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పాటుపడుతుంది



శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : శంషాబాద్ మండలం మున్సిపల్ పరిధిలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ 1,03,11,948 రూపాయల ల విలువ గల 103 చెక్కులను లబ్ది దారులకు అందచేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్, మునిసిపల్ ఛైర్పర్సన్ షుస్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,ఎమ్మార్వో ఇతర అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రా రెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, రెవెన్యూ అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన జీఎమ్మార్ ఎయిర్‌పోర్టు




శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19) : శంషాబాద్ జీఎమ్మార్ ఏర్పోర్టు లిమిటెడ్ ఇఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రపంచ స్థాయి అత్యంత విశ్వసనీయ సంస్థల్లో ఒకటిగా ప్రత్యేక గుర్తింపు సాధించిందించిన ఏకైక భారతీయ కంపెనీగా నిలిచింది. విమానాశ్రయ అభివృద్ధి ఆపరేటర్ల మార్పిడి తదితర అంశాల ద్వారా గొప్ప మైలురాయిని సాధించింది. 2024లో న్యూస్ వీక్ ఆఫ్ వరల్డ్ నిర్వహించిన సర్వేలో జీఎమ్మార్ ఏర్పోర్టు లిమిటెడ్ ఇఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రపంచ స్థాయి అత్యంత విశ్వసనీయ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. విషయమైన ఆరోపణ, కార్యనిర్వాహణ, శ్రేష్టతకు, పారదర్శకతకు, నిబద్ధతకు ప్రపంచ స్థాయి కీర్తిని బలోపేతం చేస్తుంది.

## 10వ,29వ డివిజన్‌లో అభివృద్ధి పనుల కార్యక్రమం





బాలాపూర్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 20): బడంగ్పేట్ పలు డివిజన్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు అదేవిధంగా డ్రైనేజ్ నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ ప్రారంభించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బొద్ర మోని రోహిణి రమేష్ నేపథ్యంలో కుర్మల్ గూడ ఇంద్రానగర్లో సిసి రోడ్ నిర్మాణ పనులను, 29వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి నేపథ్యంలో వెంకటాద్రి నివాస్ గాంధీ నగర్ లో డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... అతి తొందరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ లు వినిల్ గౌడ్,సాయిరాం, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు పెద్దబావి మహేందర్, నయనా చారి, బొద్రమోని మధు, ఆనంద్ రెడ్డి, జంపయ్య,పెద్దబావి బాబు హరి,కాలనీవాసులు మహిళలు తదితరులుపాల్గొన్నారు.